batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

26 జులై 2026
ఆదివారం

## రూ.56 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

వెబ్ డెస్క్, బతుకమ్మ :భారీ మొత్తంలో గంజాయిని కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న ముఠాను ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. భద్రాచలంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో సుమారు రూ.56 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

02



నలుగురు అరెస్ట్

పచ్చని పొలాలలో

## అక్రమంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

నాలా కన్వర్షన్ లేకున్నా ఎదెచ్చగా నిర్మాణాలు

లేఅవుట్ అడిగేవాడు లేడు

తీర్మాన్ పల్లి పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు



02

ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో పచ్చని పొలాల నడుమ అక్రమ నిర్మాణం కొనసాగుతున్న ప్రభుత్వ అనుమతి మంజూరు చేశారని చెప్తూ యదేచ్చగా నిర్మాణం కొనసాగిస్తున్న పట్టించుకున్న నాథుడు కరువయ్యారు. ఇందల్వాయి నుండి ధర్పల్లి వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో ప్రభుత్వ అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ఒక పక్క అసైన్డ్ భూములలో సైతం కమర్షియల్ బిల్డింగులు నిర్మాణం జరుగుతున్న పట్టించుకున్న అధికారి లేకపోవడం గమనార్హం.



## నీట్ సెగ..

# కేంద్రంలో ప్రకంపనలు

విద్యార్థుల పోరాటానికి ఫలితం ?
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

పరీక్షల అవకతవకలు, పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కీలక పరిణామం

కేంద్రంపై పెరిగిన ఒత్తిడి

02

వెబ్ డెస్క్, బతుకమ్మ :నీట్-యూజీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీ ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా.. ఈ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కీలక మలుపు తిరిగింది. విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు, ప్రభుత్వంపై పెరిగిన ఒత్తిడి నేపథ్యంలో మంత్రి తన పదవికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా రంగంపై తన అనుబంధాన్ని ప్రస్తావించారు. "నాలుగు దశాబ్దాలకు పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలకు అంకితమయ్యాను. బలమైన, సమ్మిళితమైన, దూరదృష్టి గల విద్యా వ్యవస్థే బలమైన దేశానికి పునాది" అని ే ఎర్కొన్నారు. దేశ యువత ఆకాంక్షలు, భావాలు, న్యాయమైన అంచనాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రధాని నాయకత్వంలో దేశానికి సేవ చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నీట్-యూజీ పరీక్షల్లో అవకతవకలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించింది. వ్యవహారంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించింది.

## కేంద్రమంత్రి రిజైన్ చేస్తే సరిపోదు

భవిష్యత్ లో పేపర్ లీకేజీలు జరగకుండా సంస్కరణలు తేవాలి

కంటితుడుపు చర్యలు కాదు విద్యార్థులకు నిజమైన న్యాయం జరగాలి

విద్యార్థులపై దమనకాండకు దిగిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, బతుకమ్మ :నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ఎట్టకేలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయటంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. విద్యార్థుల ప్రొటెస్ట్ కారణంగానే కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం కేంద్ర మంత్రి రిజైన్ చేస్తే సరిపోదని కవిత ఎక్స్ లో పోస్ట్ చేశారు. పేపర్ లీకేజీ సంక్షోభాలకు ఇది ఎంత మాత్రం పరిష్కారం కాదన్నారు. కేవలం బీజేపీకి జరిగిన డ్యామేజ్ కంట్రోల్ చేసుకునేందుకే కేంద్రమంత్రి తో రాజీనామా చేయించారని చెప్పారు.

02



ఎన్ఎస్యుఐ పోరాటంతోనే

02

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

డీసీసీ అధ్యక్షులు కాట్‌పల్లి నగేష్ రెడ్డి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో ఎన్ఎస్యుఐ కీలక పాత్ర పోషించిందని డీసీసీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ, నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కాట్‌పల్లి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు

ఆవరణ శుభ్రతలో

## విద్యుత్ ఆపరేటర్లు

పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :సబ్ స్టేషన్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను ఆపరేటర్లే శుభ్రం చేసుకుంటున్నారు. వర్షాకాలం సమయంలో గడ్డి బాగా పెరిగి విష పురుగులకు, సర్పాలకు నిలయంగా మారడానికి ఆస్కారం ఉంటుంది.దీని వల్ల ఆ ప్రాంతంలో విధులు నిర్వహించే ఆపరేటర్లకు ప్రాణ హాని జరిగే అవకాశాలు ఉన్నాయి. ఆపరేటర్లు తమ విధులునిర్వహించు కుంటూనే సబ్ స్టేషన్ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. దీని పరిధిలో కొన్ని ప్రాంతాల్లో వాచ్ మెన్ లు ఉండగా, ఇంకొన్ని చోట్ల లేరు. విరమణ పొందిన వారి స్థానాల్లో మరొకరిని నియమింపకపోవడంతో ఆ ఖాళీలు భర్తీ గాకుండాపోయాయి.

02

